# ఈ బావుకి కర్తవెవరు?

## ముసునూరి పేరయ్యశాస్త్రి

రెండు గంటల నుంచి బస్సు కోసం ఎదురు చూస్తున్న మేము- దూరంగా 129 నెంబరు బస్సు కనిపించగానే పరుగులు తిస్తున్న జనాన్ని చూసి మేమూ పరిగెత్తాము. నాతో పాటె సినిమాకి వచ్చిన కొలీగ్స్ అరుణ, వెంకట్, పద్మ అప్పుడే వాళ్ళు బస్సెక్కెయడం - సిట్లు ఆక్రమించేసి- నాకో సీటు రిజర్వ్ చేసి త్వరగా నన్ను రమ్మని అరిచెస్తున్నారు. సిటీ బస్సుల గేటు దగ్గరుండే జన వ్యూహాన్ని ధైర్యంగా ఛేదించలేని నేను అతి ప్రయత్నం మిద బస్సెక్కి- నా సీటులో కూలబడ్డాను. అప్పటికే బస్సు నిండి పోయి వుంది.

'ఒక అరగంట ఆలశ్యముంటుంది. మేము టీలు త్రాగాలి' అన్నాడు కండక్టరు. అతను ఎర్రగా ఉన్నాడు. అందంగా ఉన్నాడు. అతని ముఖంలోని అమాయకత్వం అతనికి మరింత శోభను కల్గిస్తోంది.

ఇంతలో –

రెండు గంటల్నుంచి బస్సు లేక చస్తున్నాము. తర్వాతటీలు త్రాగొచ్చుగానీ ముందు పదండి" ఒక ప్రయాణీకుడు చాలా మొరటుగా అన్న మాటలవి.

కండక్టర్ తెల్లబోతూ నిలబడి పోయాడు. ఏమని సమాధానం చెప్పాలో తెలియక – తికమక పడి చివరకి "రైట్" అని అరిచాడు. అందరూ గొల్లుమన్నారు. అతనిముఖం చిన్నబోయింది. డ్రైవర్ సిట్లో డ్రైవర్ లేదు.

పావుగంట తర్వాత బస్సు బయలు దేరింది.

హడావిడి......

కబుర్లు......

పిల్లల ఏడుపులు.....

నవ్వులు......

ముందూ వెనుకాపరిగెత్తే వాహనాల మ్రోత.....

ఈ హడావిడుల మధ్య కండక్టర్ టికెట్లు కొట్టడం ప్రారంభించాడు. కొద్ది దూరం వెళ్ళాక బస్సు ఆగింది. ప్రయాణీకుల్లో అలజడి.

"ఏమైంది మళ్ళీ" ఎవరో ప్రయాణికుడు.

"ఇమ్మ్యయింగ్ స్టేజ్ సర్" నా ప్రక్కనే కూర్చున్న వెంకటే అన్నాడు.

"నారాయణ, ఖర్మకాలి ఈ బస్సెక్కాము నాయనోయ్" రాగం తీస్తూ అన్నాది అరుణ. అందరూ తలో రకంగా మాటల బాణాలు విసురుతున్నారు. అవేమి పట్టించుకోకుండా కండక్టర్ టికెట్లు కొడుతున్నాడు. అయితే- అతను ఎక్కడి కని అడిగే పద్ధతి. డబ్బులు తీసుకునే పద్ధతి, తిరిగి యిచ్చే పద్ధతి..... ముఖంలోని కంగారు..... మాటల్లోని తడబాటు...... యివన్నీ చూస్తున్న ప్రయాణీకులకు అతనో పెద్ద కాలక్షేపమై పోయాడు.

"నీ కెందుకయ్యా ఈ ఉద్యోగం!" అడుగుతున్నారు కొంత మంది ముఖంమిదే!

అయినా ఇలాంటి మంచకొడి వాళ్ళని ఈ రూట్లలో వేసిన వాళ్ళకి బుద్ధి ఉండాలి.

అతని, ముఖంలో కళలేదు. ఎవరేమంటున్నా మారు పలక్కుండా తన పని తాను చేసుకొంటున్నాడు.

"క్రొత్త వాడై వుంటాడు. కాస్త మనం సహకరించాలి" అన్నాన్నేను గట్టిగానే!


కండక్టర్ వేగంగా టిక్కెట్లు కొట్టలేక పోతున్నాడు. ప్రయాణీకుల మాటల ఈటిలకు తట్టుకో లేని కండక్టర్ రైట్ అని అరిచాడు.

బస్సు బయలు దేరింది.

బస్సు కుదుపులకి బ్యాలెన్సు చేసుకో లేక తూలిపోతూ – పడిపోతానేమో నని భయ పడుతూ టిక్కెట్లు కొడుతున్నాడు. బస్సు వెడుతూనే ఉంది.


అతను టిక్కెట్లు కొడుతూనే ఉన్నాడు.

కంగారులో డబ్బులు తక్కువ యిచ్చి చివాట్లు తింటున్నాడు. ఎక్కువ యిచ్చి అవమానం



# శాశ్వతనరకం

## ధర్మపథం




మంచి పనులు చెయ్యడానికే అందరూ ప్రయత్నిస్తారు. మంచి పనులవల్ల పుణ్యం లభిస్తుంది. దానివల్ల స్వర్గాదులైన ఉత్తమ లోకాల నివాసం లభిస్తుంది. తెలిసిగాని, తెలియకగాని పాప కార్యాలు చెయ్యడం కూడా మానవ స్వభావమే! అట్టి పనులవల్ల పాపమూ, పాపంవల్ల నరకమూ సంభవిస్తాయి. పాప పుణ్యాల పరిమాణం వారి వారి పనులనుబట్టి ఉంటుంది. చిన్న అపరాధం చేసిన వానికి తక్కువ శిక్ష, పెద్ద తప్పు చేసిన వానికి కఠిన శిక్ష విధించబడుతూ ఉంటుంది కదా! అలాగే మంచి పని చేసిన వానికి ఆ పనినిబట్టి ప్రశంసా, బహుమతీ దొరుకుతూ ఉంటుంది.

సంపాదించిన మహా పుణ్యానికి ఫలంగా స్వర్గం లభించినా, శాశ్వతంగా అక్కడ ఉండడం సాధ్యం కాదు. పుణ్యం క్షీణించగానే వారు తిరిగి భూలోకానికి రావలసినదే! ఈ విషయాన్నే "క్షీణే పుణ్యే మర్త్య లోకే విశంతి" అనేది తెలియజేస్తున్నది. ఆ విధంగానే పాప ఫలమైన నరకాన్ని అనుభవించిన తర్వాత, అక్కడ నుండి విడుదల లభిస్తుంది.

తనకు ఉపకారం చేసిన వాడికి, అవసరమైన సమయంలో ప్రత్యుపకారం చెయ్యడం ధర్మం. దానికి శక్తి లేనప్పుడు, ఆ ఉపకారాన్ని గుర్తిస్తూ కృతజ్ఞత తెల్పడం కనీస ధర్మం. అలా చెయ్యకుండా, ఆ ఉపకారికి అపకారం తలపెట్టడం కంటె మహా పాపం మరొకటి ఉండదు. ఆ విధంగానే మిత్రుడికి ద్రోహం చెయ్యడమున్నూ మహా పాపం! కష్ట సమయంలో బంధువులు ఉపేక్షించ-వచ్చును కాని మిత్రుడు ఉపేక్షించడు. అతడు తన ప్రాణాన్నయినా ఇవ్వడానికి సిద్ధంగా ఉంటాడు. అట్టి వానికి ద్రోహం చేసినవాడు పశువుకంటే హీనుడు. ఇంక -ఇట్టివాడే మరొకడు విశ్వాస ఘాతకుడు. తొలుత బాగా నమ్మకం పుట్టించి, ఆ తర్వాత మోసగించి అపకారం చేసినవాడు ఈ విశ్వాస ఘాతకుడు. ఈ ముగ్గురూ తోటి దొంగలని చెప్ప-వచ్చును. ఇట్టి వారికి నరకం తప్పదు. అది పరిమితమైన కాలం కాదు. సూర్య చంద్రులున్నంత వరకూ శాశ్వతంగా వారు నరకాన్ని అనుభవించవలసినదే! ఈ విషయాన్నే సహృదయులైన విద్యా-వేత్తలు ఎన్నడో చెప్పారు-

"మిత్ర ద్రోహీ కృతఘ్నశ్చ
యశ్చ విశ్వాస ఘాతకః
త్ర యస్తే నరకం యాంతి
యావచ్చంద్ర దివాకరమ్" అని.

అందువల్ల ఇట్టి వారిని దగ్గరకు చేర్చకూడదు. వారికి మనం చాలా దూరంగా ఉండాలి.

-బులుసు వేంకట రమణయ్య

# ఈ చావుకి కర్తెవరు?

పొందుతున్నాడు.

ముందూ వెనుకా వాహనాలు పరిగెత్తుతూనే ఉన్నాయి. నేల తల్లి ఈనినట్లుగా జనం తిరుగుతూనే ఉన్నారు. అంగళ్ళు నోళ్ళు తెరచి జనాన్ని మ్రింగుతూనే ఉన్నాయి. బాగా చీకటి పడిపోయింది. టిక్కెట్ల యిష్యూ పూర్తికాక పోవడం వల్ల బస్సు నత్త నడకలా నడుస్తోంది. ప్రయాణీకులు తమ అసంతృప్తిని ఈలల ద్వారా కేకల ద్వారా ప్రకటిస్తూనే ఉన్నారు.

కిటికీ ప్రక్కనే కూర్చుని కిటికీ అద్దాలకి తల ఆన్చి నిద్ర పోవడానికి ప్రయత్నిస్తున్న నాకు- ఒక్క కుదుపుతో బస్సు ఆగడంతో ముందుకు తూలి పడబోయి నిలద్రొక్కుకొని పరిసరాలు చూశాను.

జనంలో అలజడి.

బయట జనం అరుస్తున్నారు.

ఇంకా కొంత మంది కంగారు పడుతూ బస్సు దిగుతున్నారు.

'ఏమైంది?' అడిగాను పద్మని.

పద్మ కళ్ళు మూసుకొని- "అబ్బా నేను చూడలేదు బాబూ ఆ దృశ్యాన్ని, కండక్టర్ గేటు దగ్గర నిలబడి టిక్కెట్లు కొడుతూ తూలి పడ్డాట్ట" అంది.

ఆ వార్త విన్న నా గుండె ఆగినట్లు అయింది.

వెంటనే బస్సు దిగి చూశాను.

కండక్టర్ బస్సు వెనుక చక్రం క్రింద పడి ఉన్నట్టున్నాడు. అప్పటికే తుది శ్వాస వదిలేశాడు.

మూగ వారంతా ఒకే చోటకు చేరినట్లుగా ప్రయాణీకులు నోట మాట రాక ఆదృశ్యాన్ని చూస్తూ నిలబడి పోయారు. కండక్టర్ ప్రక్కన కూర్చుని వున్న డ్రైవర్ మెల్లిగా లేచి నిలబడ్డాడు. అందరి కేసి చూస్తూ, బాబూ! ఇప్పుడు మీకందరికీ హాయిగా ఉందయ్యా! మీ కాలశ్యమై పోతోందని ఆ కుర్రాణ్ణి కంగారు పెట్టేశారు. మాటల బాణాలతో మనసును కుళ్ళ బొడిచేశారు. క్రొత్తగా డ్యూటీలో చేరిన మనిషికి కాస్త చేయూత నియ్య లేరా?" అంటూ గొల్లుమన్నాడు.

ఎవరూ నోరు విప్ప ఓదార్చ లేని సమయం.

తమ హాస్యానికి – తమ అసహనానికి బలైపోయిన ఆ అమాయకుని మృత దేహాన్ని చూస్తూ కన్నీరు కార్చడం తప్ప- ఎవరూ మాట్లాడలేని సమయం. సాటి మనిషి బలహీనతను ఆసరాగ తీసుకొని అపహాస్యం చేసే నేటి సమాజానికి పెద్ద సవాల్‌గా రోడ్డు మీద కుప్పగా పడి వున్న కండక్టర్ శవం అడుగుతున్నట్లుగా అనిపిస్తోంది నాకు,.... ఈ నా చావుకు కర్తెవరని? □